నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం 26 ఫిబ్రవరి 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతం





**- పరీక్షలకు హాజరైన 84.21 శాతం విద్యార్థులు**

**- జిల్లా ఇన్చార్జి**

**కలెక్టర్ వికాస్ మర్మత్**

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** జిల్లావ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఆదివారం ఉదయం గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. నగరంలోని పప్పుల వీధి మున్సిపల్ హై స్కూల్, తడికల బజార్ లోని ఆర్ ఎస్ ఎం మున్సిపల్ హై స్కూల్, అరుణాచలం వీధిలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, నవాబుపేటలోని బి వి ఎస్ బాలికల హై స్కూల్, చిన్న బాలయ్య నగర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో జరుగుతున్న గ్రూప్-2 పరీక్షలను ఇంఛార్జ్ కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల ఏర్పాట్లపై అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టడంతో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయన్నారు. 30 మంది సీనియర్ అధికారులను రూట్ ఆఫీసర్లుగా నియమించామని, ప్రతి కేంద్రంలో సమన్వయ

మిగతా 2లో

# టిడిపి సర్వేలో అభ్యర్థులు కరువు.

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి**

**కాకాణిగోవర్ధన్ రెడ్డి.**



**ముత్తుకూరు, ఫిబ్రవరి 25( మేజర్ న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గం నుండి టిడిపి తరఫున అభ్యర్థిని నిలిపే విషయంలో ఆ పార్టీ చేస్తున్న సర్వేల్లో సరైన అభ్యర్థులు కరువతున్నారని ఈ సర్వేలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేరు లేకపోవడం చాలా

మిగతా 2లో

# వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి- ఎంపీ ఆదాల



**భారత్ నిర్మాణ సేవా కేంద్రంను**

**ప్రారంభించిన ఎంపీ**

**కాకుపల్లిలో వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్**

**కేంద్రం ప్రారంభం**

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలంలోని కాకుపల్లి గ్రామంలో భారత్ నిర్మాణ సేవా కేంద్రం(వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్)ను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. కాకుపల్లి గ్రామంలో రూ.26 లక్షల ఎంజిఎన్ఆర్ఈజిసి నిధులతో నిర్మించిన వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కాకుపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ దేశమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాకుపల్లి సర్పంచ్ కోసూరు సుభాషిని అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానికలను ఉద్దేశించి ఎంపీ ఆధార ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండునూ సమాన ప్రాతిపదికన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. వచ్చే

మిగతా 2లో

# మోకాలి మార్పిడి శస్త్ర చికత్సల్లో నూతన శకం




**- అపోలో హాస్పిటల్ లో అందుబాటులో**

**సిరామిక్ ఇంప్లాంట్స్**

**- మోకాలి మార్పిడి**

**శస్త్ర చికిత్సల్లో నూతన శకం**

**- నెల్లూరు అపోలో హాస్పిటల్ లో**

**అందుబాటులో కొచ్చిన సిరామిక్**

**ఇంప్లాంట్స్**

**- సిరామిక్ ఇంప్లాంట్ల్ వంద శాతం**

**సురక్షితం, ఇన్ ఫెక్షన్లకు దూరం**

**- సద్వినియోగం చేసుకోవాలన్న డాక్టర్**

**మదన్ మోహన్ రెడ్డి**

**నెల్లూరు,మేజర్న్యూస్:** మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సల్లో నూతన శకానికి నాంది పలికింది నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్. శస్త్ర చికిత్సల్లో 100 శాతం సురక్షితమైన సిరామిక్ ఇంప్లాంట్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటి వరకూ వివిధ రకాల్లో చేసే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సల్లో మోకీలు వద్ద అమర్చే ఇంప్లాంట్స్... గోల్డ్, సిల్వర్

మిగతా 2లో

# వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి- ఎంపీ ఆదాల

ఎన్నికల్లో అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గాల్లో నెంబర్ వన్ స్థానంలో ఉంచేందుకు 1000 కోట్ల రూపాయల నిధులతో సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతున్న తనను ఆదరించి అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలో ఎటువంటి వాస్తవం లేదని, పొరపాటున ప్రతిపక్షాలకు ఓటు వేస్తే ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోవడమే కాకుండా అన్ని విధాల పేద ప్రజలకు ఇళ్ల వద్దకు వచ్చి సేవలందిస్తున్న వాలంటీర్ వ్యవస్థను కూడా రద్దు చేస్తారని ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తుపెట్టుకుని వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసుకున్న వైఎస్ఆర్ హెల్త్ విలేజ్ క్లినిక్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. కార్యక్రమానంతరం కాకుపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు కోసురు కేశవులు గౌడ్, రైల్వే బోర్డు



సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఉపసర్పంచి వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సిగిలి రమణారెడ్డి, కలిమిలి రమణయ్య వేణు భాస్కర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, రాదయ్య సిగిలి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి యువ నాయకులు గుంటక వంశీ, శేషు గౌడ్, రాచర్ల వెంకట కుమార్, మధు, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, మూలే విజయభాస్కర్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిల్ల సురేష్ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి, క్లస్టర్స్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, లేబూరు పరమేశ్వరరెడ్డి, నగర వైస్సార్సీపీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జీవీఎన్ నాయుడు, రొంపిచర్ల సుబ్బారెడ్డి, దువ్వూరు భాస్కర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ తాటిపర్తి వెంకటేశ్వర్లు,వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, దిలీప్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతం

అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు సమర్థవంతంగా పనిచేసే ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను నిర్వహించారన్నారు. కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల సెల్ ఫోన్లు తీసుకునేందుకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. జిల్లాలోని 80 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 23908 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 20133 అభ్యర్థులు హాజరయ్యారని, 3775 అభ్యర్థులు గైర్హాజరయ్యారని మొత్తంగా 84.21 శాతం హాజరు నమోదు అయినట్లు ఇంచార్జ్ కలెక్టర్ వెల్లడించారు. జిల్లా యంత్రాంగం సమష్టి కృషితో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

# క్రిటికల్ కేర్ బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ





## ... జిల్లా ప్రధాన హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమానికి హాజరైన జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**ప్రతి ఒక్కరికి మెరుగైన ఆధునిక వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. నెల్లూరు ఏసీ ఎస్సార్ మెడికల్ కాలేజీలో 23.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా గుజరాత్ లోని రాజ్ కోట్ నుండి ఆదివారం శంకుస్థాపన చేయగా మెడికల్ కాలేజీ వద్ద శిలాఫలకాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ,ఇన్చార్జి కలెక్టర్ వికాస్ మర్మత్ ఆవిష్కరించారు.అనంతరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ మీడియాతో మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్, వికసిత్ భారత్ లో భాగంగా అనేక చోట్ల వైద్య సంస్థలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నదన్నారు. నెల్లూరు జిల్లాలోని మెడికల్ కళాశాలలో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం వల్ల మంచి భవనాలతో పాటు ఆధునిక వైద్య పరికరాలు అందుబాటు లోకి వస్తాయని,దీనితో ఎంతో మందికి ఆధునిక వైద్యం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. క్రిటికల్ కేర్ బ్లాకు శంకు స్థాపన చేయటం సంతోషంగా ఉందన్నారు. కేంద్రం 60 శాతం నిధులు , రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులతో క్రిటికల్ బ్లాక్ నిర్మిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చైర్ పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు.ఇన్చార్జి కలెక్టర్ శ్రీ వికాస్ మర్మత్ మాట్లాడుతూ దేశంలో ఐదు రాష్ట్రాల్లో, మన రాష్ట్రంలో మంగళగిరిలో ఎయిమ్స్ ను ఈరోజు ప్రధాని రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారని, అలాగే నెల్లూరులో ఏ సి ఎస్ ఆర్ మెడికల్ కాలేజీలో 50 పడకల ఆధునిక క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం వల్ల ఆధునిక వైద్య పరికరాలు, స్పెషలిస్ట్ డాక్టర్లు ఈ ప్రాంత ప్రజలకు వస్తారని, ఈ ప్రాంత పేద ప్రజలు దూరప్రాంతాలకు, వెళ్లకుండా మంచి వైద్యం అందుతుందన్నారు. ఏపీ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ రూ.16.63 కోట్లతో సివిల్ పనులు, రూ.7.12 కోట్లతో ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సునంద, డిఎంహెచ్వో పెంచలయ్య, మెడికల్ సూపర్డెంట్ సిద్ధ నాయక్, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, అడిషనల్ డిఎమ్ అండ్ హెచ్ ఓ, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, డాక్టర్లు, మెడికల్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

# టిడిపి సర్వేలో అభ్యర్థులు కరువు.

బాధాకరమైన అంశమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం పంటపాలెం గ్రామపంచాయతీలో ఆయన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రాన్ని, వైయస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా సుబ్బారెడ్డి పాలెం లో గో డౌన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడ సర్పంచ్ పత్తిపాటి కృష్ణవేణి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారు సుధాకర్ రెడ్డి నేతత్వంలో ఈ ప్రారంభోత్సవాలు జరిగినాయి. ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలు అనంతరం మంత్రి కాకాణి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ మొదటి జాబితాలో పేరులేకుండా చేయడం కరెక్ట్ కాదన్నారు . ఎంతో అనుభవం కలిగిన ఆయనకు ఖచ్చితంగా సర్వేపల్లి నియోజకవర్గం నుండి ఆ పార్టీ తరఫున టిక్కెట్ ఇవ్వాలని ఆయన అన్నారు. కొత్త వ్యక్తులు పోటీకి వస్తే తనకు బాగుండదని ఆయన వస్తేనే సరైన పోటీ విమర్శలు ఉంటాయని మంత్రి ఎద్దేవా చేశారు. ఇటీవల సర్వేల్లో అనేక రకాల పేర్లు వస్తున్నాయని సోమిరెడ్డి పేరు ఎందుకు లేదని మంత్రి ప్రశ్నించారు . రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం, ఆరోగ్యం దిశగా పరిపాలన చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామని రాష్ట్ర మంత్రి కాకాణిఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, ఎంపీపీ గండవరం సుగుణ, ఎంపీటీసీ సభ్యులు రావి విజయ్ కుమార్ రెడ్డి, గ్రామ సచివాలయం కన్వీనర్ మాదినేని ప్రభాకర్ నాయుడు, పార్టీ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోకాలి మార్పిడి శస్త్ర చికత్సల్లో నూతన శకం






తో తయారు చేసేవి వాడేవారు. అయితే అవి కొద్ది సంవత్సరాల తర్వాత ఇన్ ఫెక్షన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీనిపై దృష్టి సారించిన అపోలో హాస్పిటల్స్ సంస్థ పూర్తి స్థాయి వంద శాతం సురక్షితమైన ఇంప్లాంట్స్ ను తీసుకొచ్చే దిశగా ప్రయత్నాలు చేసి విజయవంతమైంది. గోల్డ్, సిల్వర్ ఇంప్లాంట్స్ స్థానంలో సిరామిక్ ఇంప్లాంట్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సిరామిక్ ఇంప్లాంట్స్ వంద శాతం సురక్షితమైంది. ఎన్ని సంవత్సరాలు గడచినా సిరామిక్ ఇంప్లాంట్స్ ఇన్ ఫెక్షన్లకు గురికాదు. అంతే కాకుండా సాధారణ ఇంప్లాంట్స్ కంటే సిరామిక్ ఇంప్లాంట్స్ జీవిత కాలం చాలా ఎక్కువ. శస్త్ర చికిత్స చేయించుకున్న వారి జీవిత కాలం పొడిగింపులో కూడా చాలా ఉపయోగకరం. సిరామిక్ ఇంప్లాంట్స్ ఎన్ని సంవత్సరాలు గడిచినా తడిగానే ఉంటూ రోగి యొక్క జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తుంది. ఈ సిరామిక్ ఇంప్లాంట్స్ నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ నేటి నుండి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా శనివారం అపోలో హాస్పిటల్ లో జరిగిన మీడియా సమావేశంలో సీనియర్ కన్సల్ టెంట్, జాయింట్ రీప్లేస్ మెంట్ అండ్ ఆర్థోస్కోపి సర్జన్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పమ్మి కార్తీక్ రెడ్డి మాట్లాడారు. మోకాలి శస్త్ర చికిత్సల్లో సిరామిక్ ఇంప్లాంట్స్ పెను విప్లవమని పేర్కొన్నారు. మొట్ట మొదటి సారిగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో సిరామిక్ ఇంప్లాంట్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. వందశాతం సురక్షితమైన సిరామిక్ ఇంప్లాంట్స్ ను మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు చేసుకుని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో వీరితో పాటూ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ షాహుల్ తదితరులు పాల్గొన్నారు .

## ఎందరో ఉన్నత శిఖరాలను చేరడానికి మన గురుకులాలే పునాదులు- కన్వీనర్ నారాయణ రావు



దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:-ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది. ప్రతి విద్యార్థిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడే, ఎందరినో ఉన్నత శిఖరాలను చేర్చడానికి పునాదులు వేసింది మన గురుకులాలే అని జ్యోతిరావు బా పూలే బిసి గురుకులాల కన్వీనర్ నారాయణ రావు కొని యాడారు. శనివారం రాత్రి దొరవారి సత్రం మండల కేంద్రంలో బీసీ గురుకుల కళాశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కన్వీనర్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నాగయ్యపాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుకులం ప్రిన్సిపాల్ తిరుపతయ్య మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ వారు జీవితంలో స్థిరపడడానికి మనం వేసే విద్య పునాదులే కారణమని అన్నారు. విద్యతోపాటు, క్రమశిక్షణ, తల్లిదండ్రులకు లోబడి ఉండడం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఏడాది పాటు మా పిల్లలుగా మాతో కలిసి మెలసి ఉండి మమ్ము వీడి వెళ్లనుండడంతో మా ఉపాధ్యాయులకు ఎంతో బాధాకరమని వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి విద్యను విస్మరించకుండా, ఉన్నత చదువులు కొనసాగించి ఐఏఎస్, ఐపీఎస్ పదవులు దక్కించుకుంటేమాకు, కన్నవారికి ఎంతో సంతోషదాయకమన్నారు. విద్యార్థులు పలు రకాల నృత్యాలు, డ్యాన్స్ లు, నాటకాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, స్టాఫ్ నర్స్ మౌనిష, రెడ్డమ్మ పాల్గొన్నారు

## శ్వాసను బట్టే మన జీవితం.



వింజమూరు మేజర్ న్యూస్ శ్వాసను బట్టి మన జీవితం ఆధారపడి ఉంటుందని ,మనం శ్వాస మీద ధ్యాస ఉంచడం ద్వారా మన జీవితాన్ని అనుకున్నట్లు మార్చుకోవచ్చునని, మన తలరాతను మార్చే శక్తి కూడా ధ్యానానికి ఉందని ఒంగోలు సీనియర్ పిరమిడ్ మాస్టర్ గిరిజ శ్రీ అన్నారు. వింజమూరులోని శ్రీ వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం నందు ఆదివారం- ఆత్మ జ్ఞానం కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొని ధ్యాన సాధన అనంతరం అద్భుతమైన ఆత్మజ్ఞానం అందించారు .శ్వాస మహా విజ్ఞానం గూర్చి, మన శరీరంలో ఉండే చక్రాల గురించి వాటి యొక్క రంగులు, లక్షణాలు, గుణాలు గూర్చి చక్కగా వివరంగా అవగాహన కల్పించారు. తదుపరి ధ్యానం సర్వరోగ నివారిణి, ధ్యానం సకల భోగ కా, ధ్యానం సత్య జ్ఞాన ప్రసాదిని గూర్చి ఉదాహరణలతో, చక్కని వివరణతో అద్భుతమైన ఆత్మజ్ఞానాన్ని అందించారు. అనేక ఆధ్యాత్మిక సందేహాలను నివృత్తి చేశారు. అందరినీ ఆలోచనా రహిత స్థితికి తీసుకుని వెళ్లారు. శ్వాసలో ఉండే లోపాల వలన శరీరంలో వచ్చే అనేక రకాల వ్యాధులను గూర్చి వివరించారు. శాకాహారం యొక్క ప్రాముఖ్యతను గూర్చి నినాదాలు ఇస్తూ, కరపత్రాలు పంచుతూ ,అవగాహన కల్పిస్తూ మహాకరుణ -శాకాహార ర్యాలీ నిర్వహించారు. అందరికీ మిడదాల రవణమ్మ గారు చక్కటి ధ్యాన ప్రసాదం అందించారు .యోగేశ్వరుల భోజనశాల ,వంటశాల నిర్మాణం కోసం అందరూ సహకరించాలని, దీనిద్వారా కొన్ని కర్మలు ప్రక్షాళన జరుగుతాయని , వింజమూరు చుట్టుపక్కల అన్ని గ్రామాలకి దీని ద్వారా సేవలు విస్తరిస్తాయని చెప్పారు. సోమవారం రోజు చంద్రపడియ గ్రామంలో ఇంటింటా ధ్యానం జరుగుతుందని ,అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హేమలత చెప్పారు. ఈ కార్యక్రమంలో సుప్రజ, ఉమా, రాజేశ్వరి, దొరసాని, పార్వతి, పద్మ, రాజ్యం, కృష్ణారెడ్డి ,ఆచారి ,హజరత్ , తిరుపతిరావు, చిన్న వెంకటేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి ఇంకా 60 మంది ధ్యానులు పాల్గొన్నారు.

# సేవా తత్పరుడు కాకర్ల సురేష్

## ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడం మన అదృష్టం



వింజమూరు మేజర్ న్యూస్ లిఉదయగిరి నియోజక వర్గం లోని వరికుంటపాడు మండలంలో గల యర్రంరెడ్డిపల్లి గ్రామంలో కాకర్ల వెంకట సుబ్బానాయుడు - శ్రీమతి ప్రమీల(సిద్ధనకొండూరు గ్రామం) దంపతులకు కాకర్ల సురేష్ ప్రథమ సంతానంగా జన్మించి ఈ ప్రాంత వాసుల సమస్యల పరిష్కారానికి సేవలు అందించేందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక కావడం ఈ నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావించవచ్చుకాకర్ల సురేష్ తండ్రికాకర్ల వెంకట సుబ్బనాయుడు విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉదయగిరి నియోజకవర్గంలో మరియు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ చేశారు.కాకర్ల వెంకట సుబ్బానాయుడు వృత్తిరీత్యా నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయడం వలన కాకర్ల సురేష్ విద్యాభ్యాసం నెల్లూరు జిల్లాలోనీ బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలోనీ హైస్కూల్ మరియు గవర్నమెంట్ కాలేజీల్లో పూర్తి అయ్యింది. కాకర్ల సురేష్ విజయవాడలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ (%దీ.ఎవష్ట్ర%)లో ఉత్తీర్ణత సాధించి, ఎంతో కష్టపడి అవకాశాలను అందిపుచ్చుకొని హైదరాబాదులో ఉద్యోగం చేశారు. అనంతరం అమెరికాలో సాఫ్ట్ వేర్ జాబ్ చేశారు. నార్త్ కరోలినా రాష్ట్రంలో తెలుగు సంఘము (%టూటూ%) అధ్యక్షుడిగా పనిచేశారు, అనతి కాలంలోనే అమెరికాలో తెలుగువారి కోసం ఏర్పాటు చేసిన %టూచీూ% లో టీం స్క్వేర్ డిపార్ట్మెంట్ కు చైర్మన్ గా సేవలు అందించి 1000 కు పైగా తెలుగు కుటుంబాలకు సహాయం అందించారు. పై విధముగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాలుపంచుకొని అమెరికాలోని తెలుగు ప్రజల మన్ననలను చోరగొన్నారు.ఆర్థికంగా స్థిరపడిన తర్వాత కుటుంబ సహకారంతో తన తమ్ముడు సునీల్ కాకర్ల తో కలసి సేవా దృక్పథంతో తను పుట్టినటువంటి మాతృభూమిని అభివృద్ధి పథంలో నడుపి, రుణం తీర్చుకున్నటకు ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరు మండల కేంద్రములో గల బొమ్మరాజుచెరువు ఎదురుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయమును ఏర్పాటు చేసి ఏడాదిన్నర కాలం నుండి పలు సేవా కార్యక్రమాలు ఉదయగిరి నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రజలకు అందిస్తున్నారు.లికాకర్ల సురేష్ గారి సోదరుడు కాకర్ల సునీల్ కుటుంబ వ్యాపారాలను నిర్వహిస్తున్నారు.కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందుతున్న విశేష సేవా కార్యక్రమములు

వింజమూరు మండల కేంద్రంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో "అన్నా క్యాంటీన్"ను ఏర్పాటు చేసి నిరుపేద ప్రజలకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమంలో నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని ఆదర్శంగా తీసుకుని "ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రధము"ను ఏర్పాటు చేసి ఉదయగిరి నియోజకవర్గం లోని ప్రతి మండలము యందు ఉచిత వైద్య పరీక్షలు,కంటిచూపు పరీక్షలు ఉచిత మందులు పంపిణీ చేస్తూ ప్రజలలో మమేకమవడం జరుగుతుంది.ఉదయగిరి నియోజక వర్గం లోని మహిళా అభ్యున్నతి కొరకు "ఉచిత టైలరింగ్ కోర్సుల శిక్షణ", "ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణ" మరియు "ఉచిత బ్యూటిషన్ కోర్సుల శిక్షణ" ఇస్తూ వాటిని నిర్వహిస్తూ మహిళా సాధికారతను సాధించడం కోసం కృషి చేయడం జరుగుతున్నది.ఉదయగిరి నియోజక వర్గ వ్యాప్తంగా నిరుపేద యువతకు వృత్తి విద్యా కోర్సుగా "కారు డ్రైవింగ్"ను నేర్పించి, తమ స్వయం శక్తితో అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దడం జరుగుతున్నది. కంటి సమస్యలు ఉన్నటువంటి ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు "ఉచితముగా కంటి పరీక్షలు మరియు కంటి ఆపరేషన్లు చేయించి కళ్ళజోడ్లను" కూడా అందించడం జరుగుతున్నది.

ఉదయగిరి నియోజక వర్గ వ్యాప్తంగా "ప్రతి గ్రామం నందు చిన్నపాటి,దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుట కొరకు సహాయం అందించడం" జరుగుతుంది.

నియోజకవర్గ వ్యాప్తంగా "నిరుపేద ప్రజలకు ఉచితముగా పనిముట్లను(పవర్ స్పేయర్) పంపిణీ" చేయడం జరుగుతున్నది.

"వీధి వ్యాపారస్తుల మనుగడ కొరకు ఉచితము గా తోపుడుబండ్లను" అందించి సహాయం చేయడం జరుగుతున్నది.నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఆడపడుచుకు అండగా ఉంటూ, వారి పెళ్లి సందర్భంగా "పెళ్లి కానుక"ను ఇవ్వడం జరుగుతున్నది.వేసవికాలంలో వేడిమి తాకిడిని తట్టుకొనుట కొరకు "చలివేంద్రములు ఏర్పాటు" చేసి మజ్జిగను పంపిణీ చేయడం జరుగుతున్నది.

నియోజకవర్గ వ్యాప్తం గా "వివిధ రకాల క్రీడా టోర్నమెంటులను నిర్వహించి" యువతలో గల క్రీడా నైపుణ్యములను వెలికితీసి క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతున్నది.అనారోగ్య సమస్యతో ఉన్న పేద ప్రజలకు ఆర్థిక సహాయం" అందించి వారి అభ్యున్నతి కొరకు పాటుపడడం జరుగుతున్నది."అగ్ని ప్రమాదములు, ప్రకృతి వైపరీత్యములు సంభవించినప్పుడు నిస్సహాయ స్థితిలో గల పేద ప్రజలకు ఆర్థిక సహాయం" అందించడం జరుగుతున్నది.మూగజీవులైనటువంటి (మేకలు,గేదెలు)గొర్రెలు పెంపకదారులకు ఉపయోగపడేల త్రాగునీరు ఏర్పాటు" చేయడం జరుగుతున్నదిపైన తెలిపినటువంటి అనేక సేవా కార్యక్రమములు నిర్వహిస్తున్నటువంటి కాకర్ల సురేష్ మహోన్నత ఉద్దేశము గల వ్యక్తిగా, పేదల పక్షపాతి అని నియోజకవర్గం లోని ప్రజలందరూ కొనియాడడం జరుగుతున్నది. ఈ సేవా కార్యక్రమాలతో ఆయన ప్రజలందరికీ దృష్టిని ఆకర్షించే ప్రజల హృదయాలలో నిలిచిన కాకర్ల సురేష్ ను తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు గుర్తించడం ఆయనకు ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయడం ఈ ప్రాంత వాసులు అదృష్టంగా భావిస్తున్నారు ఆయన గెలుపుతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడంతోపాటు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు

# రవాణా రంగంలో సమస్యలు పరిష్కరిస్తున్నాం.

## రాష్ట్రస్థాయి బోర్డు మెంబర్ నాగూర్ భాష.



ముత్తుకూరు, ఫిబ్రవరి 25 ( మేజర్ న్యూస్)న్యూ హెచ్ ఎం సి మినీ ట్రక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ ద్వారా యూనియన్ లో ఉన్నటువంటి వాహనదారులకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ యూనియన్ నడుపుతున్నామనిఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఎనిమిదివేల వాహనాలకు సభ్యత్వం, స్టిక్కర్లు వేసే కార్యక్రమాన్ని పూర్తి చేశామని రాష్ట్ర స్థాయి బోర్డు సభ్యులు నాగూర్ భాష అన్నారు. ఆదివారంమండల కేంద్రం నందు యూనియన్ సభ్యత్వ నమోదు, వాహనాలకు స్టిక్కర్లు వేసే కార్యక్రమాన్ని యూనియన్ నిర్వహించింది. న్యాయవాది షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా ముఖ్య అతిథిగా హాజరు కాగా యూనియన్ తరపున సన్మానం చేస్తారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు జి మధు, కార్యదర్శి జి నాగేంద్ర ప్రసాద్, నెల్లూరు టౌన్ అధ్యక్షులు కృష్ణయ్య, రికవరీ టీం అధ్యక్షులు చింతా శ్రీనివాసులు రెడ్డి, రిస్క్యూ టీం నిర్వాహకులు కే రమణ, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవలు , ముత్తుకూరు మండలం ఇన్చార్జి వావిళ్ళ ప్రసాద్ హాజరయ్యారు. ముత్తుకూరు మండల కేంద్రంలో 20 వాహనాలకు సభ్యత్వంతో పాటు స్టిక్కర్లు వేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడారు. రవాణా రంగంలో యూనియన్ చక్కగా పనిచేస్తుంది అన్నారు. యూనియన్ లో ఉన్న వాహన సభ్యులకు ఎక్కడైనా ఏ క్షణమైనా సమస్య వచ్చినప్పుడు యూనియన్ ద్వారా ఏర్పాటు చేయబడిన టీం బృందాలు వెంటనే స్పందించి పరిష్కారం చేస్తున్నాయని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. యూనియన్ పటిష్టంగా ఏర్పాటు చేసుకుంటూ మరింతగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర బోర్డ్ సభ్యులు పేర్కొన్నారు. న్యాయవాది షఫీ ఉల్లా మాట్లాడుతూ ట్రక్కు వాహనాల పట్ల పోలీస్ శాఖ నుంచి ఫైనాన్స్ వరకు వేధింపులు ఎక్కువగా ఉంటాయని ఈ విషయంలో తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాత “కంచి” వితరణతో మరో సామాజికసేవా కార్యక్రమం

### -కైలాసయాత్రారధం, శీతలపేటికలు ఏర్పాటు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో తమ ట్రస్ట్ ద్వారా రోజూ వందలాదిమందికి అన్నదానం చేస్తున్న నిత్యాన్నదాత, శ్రీ సాంభశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి మరో సామాజిక సేవాకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నిత్యం వందలాదిమందికి అన్నదానం చేస్తున్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందిగా వారి కుటుంబాలకు అంత్యక్రియలకోసం 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్న విషయం తెల్సిందే. కాగా తాజాగా ఆత్మకూరు మున్సిపల్, మండలంలో ప్రజలకు మరో సౌకర్యం కల్పించేలా నిర్ణయించారు. ఆదివారం పరమేశ్వరరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మృతదేహాలను శ్మశానవాటికలకు తరలించేందుకు అనేక మంది ఇబ్బందిపడుతున్న విషయం తన దృష్టికి రావడంతో తనవంతుగా కైలాసయాత్రారథం పేరుతో ఒక వాహనాన్ని సమకూర్చానని, మార్చి2వతేదీనుండి ఈ వాహనం ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఉచితంగా ఈ వాహనాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. దాంతోపాటు ఆత్మకూరుకు 3, ఏఎస్‌పేటకు 1 మృతదేహాలను నిల్వచేసుకునే శీతలపేటికలను కూడా సమకూరుస్తున్నానని, అందులో ఆత్మకూరులో ఒకటి ముస్లింలకు ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. ఈ పేటికలకు (ఫ్రీజర్లు) ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా సమకూరుస్తానని, రవాణా వ్యయం మాత్రం భాగస్వామ్యంకోసం మృతుల కుటుంబీకులు భరించాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అవసరమైనవారందరూ సద్వినియోగం చేసుకోవాలని పరమేశ్వరరెడ్డి కోరారు. ప్రజలకు తనవంతు చేయూత ఇవ్వాలన్న లక్ష్యంగా తాను ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఆయన పేర్కొనగా ఇంతటి వితరణశీలి తమకు తన దాతృత్వంతో సేవలందిస్తుండడం అత్యంత సంతోషం, అభినందనీయమని పట్టణ ప్రజలు చెబుతున్నారు. ఈసమావేశంలో ట్రస్ట్ ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, తెలుగుభారతిసేవాసమితి ప్రతినిధులు వెలిశెట్టి నారాయణరావు, అన్నపురెడ్డి పెదవెంకటరెడ్డి, ఏ.గోవిందరెడ్డి, జి.రామిరెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, అచ్చోలు నారశింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడ పంచాయతీ సాధనతోనే రాజ్యాధికారం









### -మద్దతిచ్చేవారికే ఓటుసహకారం

### -ఆగదు పోరాటం

### -డిజిపి, ఏఐఎం వ్యవస్థాపకులు సునీల్‌కుమార్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** దళితవాడలను పంచాయతీలుగా మారిస్తేనే దళితులకు అధికారం లభిస్తుందని, అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని, దళితవాడ పంచాయతీకి మద్దతిచ్చేవారికే రానున్న ఎన్నికల్లో దళితులు ఓట్లేయాలని, దళితవాడ పంచాయతీ సాధించేంతవరకు తమ పోరాటం ఆగబోదని రాష్ట్ర అగ్నిమాపకవిభాగం డిజిపి, అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకులు పి.వి.సునీల్‌కుమార్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో ఏఐఎం ఆధ్వర్యంలో వేలాదిమందితో జరిగిన బభిరంగసభలో ఆయన పాల్గొన్ని ప్రసంగించారు. తొలుత ఆయనకు స్థానిక ఆర్టీసీ బస్టాండువద్ద ఘనస్వాగతం పలుకగా దిక్కులుపిక్కటిల్లే బాణాసంచా మోతలు, భాజాభజంత్రీలమధ్య ఆయన ర్యాలీగా సభావేదికకు చేరుకున్నారు. ఏఐఎం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటినా దళితవాడలు అభివృద్ధి చెందడం లేదని, అంబేద్కర్ ఆశయాలు నెరవేరడం లేదని, వివక్ష కొనసాగుతుందని, సమాన హక్కులు ప్రసంగాలకే పరిమితమవుతున్నాయని, రిజర్వేషన్ల అమలు చూస్తే పేరు దళితుడిది, పెత్తనం నాయకులదిగా సాగుతుందని ఆయన వివరించారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు 2లక్షలకోట్ల రూపాయలు ప్రక్కదారిపట్టాయని, ఏ ప్రభుత్వం వచ్చినా దళితుల తలరాతలు మారడం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 3వేల పంచాయతీలున్నాయని, 15వేల దళితవాడలున్నాయని, ఈ 15వేల దళితవాడలను గ్రామపంచాయతీలుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వారినిధులు వారికే కేటాయిస్తే వారే పాలకులుగా ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి చేసుకుంటారని, సమస్యలు పరిష్కరించుకుంటారని సునీల్‌కుమార్ పేర్కొన్నారు. దళితులు దళితవాడ పంచాయతీ సాధనకు నడుం బిగించాలని, దళితవాడ పంచాయతీ సాధన లక్ష్యంగా తాను గత ఎన్నిమిదేళ్ళుగా పోరాటాలు సాగిస్తున్నానని, సాధించేంతవరకు ఆగేది లేదని, అందుకు దళితులంతా ప్రయోజనాలు అర్థం చేసుకోవాలని, రానున్న ఎన్నికల్లో తమ డిమాండ్‌కు మద్దతిచ్చేవారికే ఓట్లేయాలని ఆయన పిలుపునిచ్చారు. దళితుల సత్తాను బ్యాలెట్ ద్వారా చాటాలని, ఎన్నికలు ఒక మడుగులాంటిదని, అందులో మొసలి లాంటిది దళితవర్గమని, ఎంతటివారైనా నీటికోసం మడుగులో దిగాల్సిందేనని, అనుకూలత లేకుంటే మొసలికి చిక్కాల్సిందేనని ఆయన ఉదహరించారు. ఈసందర్భంగా తెలంగాణాలో పేదదళితురాలైన బర్రెలక్క ఎన్నికల్లో యువతకు ఉద్యోగాలివ్వాలన్న నినాదంతో పోటీచేయగా 7వేల ఓట్లు లభించాయని, దళితులకు రాజ్యాధికారం అంటూ ఆత్మకూరులో ఎన్నికల్లో పోటీచేసిన న్యాయవాది, ఏఐఎం న్యాయసలహాదారు నందా ఓబులేశుకు 6వేల ఓట్లు లభించాయని ఆయన సోదాహరణంగా వివరించారు. ఈసమావేశంలో రాష్ట్రం నలుమూలలనుండి వివిద జిల్లాల, జోనల్ స్థాయి ఏఐఎం నాయకులు బళ్ళా రామకృష్ణ, సాల్మన్, శోబన్‌బాబు, అప్పలరావు, చినదేవుడు, కరవది అనిల్, రత్నం, కిషోర్, ప్రసాద్, మురళీ, శ్రీను, తోడేటి రాంబాబు, దినేష్, జికెపి సునీల్‌రావు, రాజేంద్ర, జెల్లి రాజశేఖర్, సాగర్, ఆళ్ళ హరిశివ, నందా ఓబులేశు, మురళీ, సందీప్, సురేష్, కొండయ్య, పాణెం పెంచలయ్య, కృష్ణ, సింహాద్రి, చంద్రశేఖర్ ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అనేకమంది చేసిన గేయాలాపనలు, కోలాటాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.

## 13వ డివిజన్ లో ఎన్నికల ప్రచారజోరు.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 13వ డివిజన్ యలమవారిదిన్నె ప్రాంతంలో నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండి.ఖలీల్‌అహ్మద్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమాలకు, డివిజన్‌లో చేసిన అభివృద్ధికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. గతంలో యలమవారిదిన్నె ప్రాంతంలో ఎక్కువగా పవర్ కట్ వుండేదని, మన ప్రభుత్వం వచ్చిన తరువాత సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండ చేయడం జరిగిందన్నారు. నగర నియోజకవర్గంలో ఈ ఐదేళ్ళలో ఎమ్మెల్యే అనీల్‌కుమార్ చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోరని తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దోబీఘాట్‌లు లేక రజకుల ఇక్కట్లు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణానికి సంబంధించి దోభీఘాట్‌లు లేనందున రజకులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ సంవత్సరం తప్ప గత ఐదారేళ్ళుగా వర్షాలు కురవక చెరువులో నీరు లేక వాగులు, వంకలు కూడా ఎండిపోవడంతో వారి అవస్తలు వర్ణనాతీతంగా ఉంటుండేవి. దూరంగా ఉన్న బొగ్గేరు ఎంతో ప్రయాసతో వెళ్ళితో అక్కడ మడుగుల్లో కొద్దిపాటి నీరుండడంతో పట్టణంలోని రజకులంతా వెళ్ళి అక్కడ ఉతకడం ఇబ్బందిగా ఉండేది. కొందరైతే ఇళ్ళలోనే ఇబ బ్బందిపడుతూ దుస్తులు ఉతుక్కుంటేవారు. ఈదపా పుష్కలంగా వర్షాలు కురిసినా చెరువులో దుస్తులు ఉతుక్కోవడం అసౌకర్యంగా, కొంత ఆందోళనకరంగా ఉంటుందని, దోభీఘాట్లు ఉంటే తమ అవస్తలు తొలుగుతాయని పదేపదే అధికారులు, నాయకుల వద్ద మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకపోయిందంటున్నారు. 16సంవత్సరాల క్రితం చెరువువద్ద ఒక దోభీఘాట్ నిర్మించగా కొంతకాలానికి శిధిలమైందని, షెడ్, ఘాట్‌ఫ్లాట్‌ఫారంలు శిధిమయ్యాయని, మోటర్ ఏమైందో తెలియదని, తాము దుస్తులు ఉతికి ఆరబెట్టేందుకు గతంలో ప్రభుత్వం కేటయించిన స్థలంలో ఆర్‌అండ్‌బి అతిథిగృహం నిర్మించారని రజకులు చెబుతున్నారు. తాము దోబీఘాట్‌లు నిర్మించాలని కోరినపుడు సొసైటీల ద్వారా నిర్మించాల్సి ఉందని, ఆప్రకారం అందరూ సంఘాలుగా ఏర్పడాలని చెబుతుండేవారని, అలా చేసినా దోబీఘాట్‌లు మంజూరు కాలేదని, దశాబ్ధకాలంగా తాము కోరుతూనే ఉన్నామన్నారు. ఆత్మకూరు పట్టణం విస్తరించడం, మున్సిపాలిటీగా, రెవిన్యూ డివిజన్‌గా మారడంతో తాము ఎక్కడబడితే అక్కడ ఉతికే పరిస్థితి లేదంటున్నారు. తాము దుస్తులు ఉతికేందుకు చెరువు సమీపంలో రెండు దోబీఘాట్‌లు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వాకాడులో ఆక్వా రైతుల అవగాహన సదస్సు



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడులో ఆదివారం పెడోరా సీ ఫుడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఆక్వా రైతుల సదస్సు నిర్వహించారు. ఫీడ్ మేనేజ్మెంట్ పద్ధతులు, ఆక్వా ప్రాసెస్ ప్రోటీన్స్ ఫీడ్స్ పద్ధతులు, రసాయనాల వాడకం,తదితర అంశాలు పై రైతులుకు వివరించారు. ఈ సదస్సులో డాక్టర్ ఆంజనేయులు, ఫెడోరా టీమ్ పి అనిల్ రెడ్డి, నాగరాజు, మల్లీ రెడ్డి, ఆక్వా రైతు లు,తదితరులు పాల్గొన్నారు.

# .నాణ్యమైన విద్యతోనే ఉజ్వలభవిష్యత్తు తథ్యంరాఎంపిపి "కేతా"






**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నాణ్యమైన విద్యతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందగలరని, ప్రాథమిక దశలో విద్యాపునాదులు సక్రమంగా ఉండాలని, ఆంగ్లవిద్య ఆవశ్యకమని ఆత్మకూరు మండలాధ్యక్షుడు , జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం వెన్నవాడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం అత్యంత ఘనంగా, కోలాహలంగా జరిగింది. ఈకార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యా, విద్యార్థులకు అన్నీ సౌకర్యాలుండాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడునేడు, అమ్మఒడి, గోరుముద్ధ, విద్యాదీవెన, విద్యాకానుక, వసతిదీవెన తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఈపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్రకుమార్, సహోపాధ్యాయినిఆర్.జీవనిల నాణ్యమైన బోధనను వారు ప్రశంశించారు. ఈసభలో విద్యార్థులు చేసిన ప్రసంగాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. అకడమిక్‌పరంగా 1,2,3 స్థానాలు పొందిన వారికి ప్రవంశాపత్రాలను అతిధులచేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమ నిర్వహణకు సహకారమందించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి., శ్రీకృష్ణదేవరాయలు, అల్లూరు సీతారామరాజు ఏకపాత్రాభినయాలు అందరినీ బాగా ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు రవీంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి షేక్ నజీర్‌బాషాలు ప్రసంగించగా ఆత్మకూరు పిఎస్‌బి ఆర్థోక్లినిక్ నిర్వాహకులు, ప్రముఖ ఆర్థోపీడిక్‌నిపుణులు డాక్టర్ పి.ఎస్.బి.శ్రీనివాసులు, స్కూల్‌కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు(కరటంపాడు ఉన్నతపాఠశాల) ఇ.మాలకొండరావు, ఆత్మకూరు ఉపమండలాధ్యక్షురాలు కంభంశెట్టి ప్రమీల, వెన్నవాడ సర్పంచ్ జగన్నాథం లక్ష్మమ్మ, స్కూల్ పేరెంట్స్‌కమిటీ ఛైర్మెన్ డి.సునంద, గండ్లవేడు, మహిమలూరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టి.వెంగయ్య, షేక్ ఇస్మాయిల్, పశుసంవతర్ధశాఖ సహాయసంచాలకులు డాక్టర్ సి.హెచ్.వెంకటేశ్వర్లురెడ్డి, పాఠశాల సహోపాధ్యాయిని జీవని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు

**తిరుపతి జిల్లా పెళ్లకూరు సూర్య మేజర్ న్యూస్** పెళ్లకూరు మండలం చెంబడిపాలెం గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించారు. అధికార పార్టీ చేస్తున్న అక్రమాలు అవినీతిని యువతకు చేస్తున్న అన్యాయాలపై వివరించారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాలలో చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. పేద ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ, ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్,ఇంటింటికి తాగునీటి కులాయి, సిమెంట్ రోడ్లు,ఎల్‌ఈడీ లైట్లు ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 రూపాయల రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేందర్ రెడ్డి, ప్రజా పోరు సూళ్లూరుపేట



అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయభాస్కర్, కో కన్వీనర్ మురళి, బిజెపి నాయకుల ఆరూరు సుధాకర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాన ప్రాంతాల్లో అరిచిగీపెట్టినా సమకూరని బస్‌షెల్టర్లు





## ఆలకించని అధికారులు, తప్పని ప్రజల ఇబ్బందులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో అవసరమైన చోట్ల బస్‌షెల్టర్లు లేకపోగా కొన్ని చోట్ల అవసరం లేకున్నా ఒకటికి రెండు షెల్టర్లు నిర్మించబడి ఉన్నాయని, జనాల అవస్థలు అధికారులకు పట్టవా అని ప్రశ్నిస్తున్నారు. ఎన్నిమార్లు విన్నవిస్తున్నా ఎవరూ స్పందించడం లేదని ఆయా గ్రామాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు–ముంబాయి రహదారిపై నారంపేట బస్టాండు వద్ద రెండు షెల్టర్లు నిర్మించారు. ఇదే మార్గంలో ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి వద్ద నిత్యం వందలాది విద్యార్థిని,విద్యార్థులు ఇబ్బందిపడుతున్నా బస్‌షెల్టరు నిర్మించలేదు. ఈకాలేజి వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలని ఏళ్ళ తరబడి కోరుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కాలేజి వెలుపల రోడ్డు మీద కనీసం ఒక చెట్టు కూడా లేనందున బస్సుల కోసం వేచి ఉండే విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ జాతీయ రహదారిపైనే ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జాలయ్యనగరం వద్ద ప్రముఖ యాత్రాస్థలమైన ఏఎస్‌పేట(రహమతాబాదు) క్రాస్‌రోడ్డు ఉంది. అక్కడ కూడా ఒక బస్‌షెల్టరు అత్యంతావశ్యకం కాగా దాన్ని గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్ని మార్లు జనాలు విన్నవించినా, నిత్యం ఈ మార్గంలో వెళుతుండే అధికారులు గమనిస్తున్నా ఏదేని చర్యలు తీసుకుందామా అని యోచించిన దాఖలాలు లేవు. వారు స్వయంగా గుర్తించకున్నా అందరూ అరిచిగోపెడుతున్నా కూడా ఈ సమస్యలు పరిష్కరించే పరిస్థితి కానరావడంలేదు. సోమశిల మార్గంలో నువ్వురుపాడు మజరా అంబేద్కర్ నగర్ వద్ద బస్‌షెల్టరు లేక ఒక చెట్టే షెల్టరుగా వినియోగించుకుంటున్నారు. వర్షాకాలం వారి అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. ఆత్మకూరు–నెల్లూరుపాళెం మార్గంలో నాగులపాడు రోడ్ సెంటర్‌లో బస్ షెల్టరు లేక చిన్నపాటి చెట్టే ప్రయాణీకులకు ఆశ్రయంగా ఉండగా వర్షం కురిసినపుడు వారి అవస్తలు తీవ్రంగా ఉంటున్నాయి. ఇదే మార్గంలో ప్రభుత్వ జిల్లా వైద్యశాల ఉండగా అక్కడ బస్‌షెల్టరు లేక జనాలు తీవ్రంగా ఇబ్బందిపడుతుండగా గమనించిన ఆనం వెంకటరమణమ్మ చారిటబుల్ ట్రస్టు వారు చిన్నపాటి షెల్టరు నిర్మించారు. దాన్ని రాత్రికిరాత్రే ఎవరో తొలగించారు. ఆవలివైపు కూడా ఒక షెల్టరు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చెంబెడు పాలెంలో బీజేపీ ప్రజాపోరు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలం చెంబడిపాలెం గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించారు. అధికార పార్టీ చేస్తున్న అక్రమాలు అవినీతిని యువతకు చేస్తున్న అన్యాయాలపై వివరించారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాలలో చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. పేద ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ, ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్,ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు, సిమెంట్ రోడ్లు నిర్మాణం,ఎల్ఈడీ లైట్లు బిగింపు, ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.6 వేలు రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేందర్ రెడ్డి, ప్రజా పోరు సూళ్లూరుపేట అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయభాస్కర్, పెళ్లకూరు మండల బిజెపి అధ్యక్షులు గోగుతొట్టి మురళి, ప్రధాన కార్యదర్శి కలిచేటి నరసింహులు, బిజెపి నాయకుల ఆరూరు సుధాకర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలు.

## బహుమతులు అందజేసిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్)** ముత్తుకూరు మండల కేంద్రంలో రాష్ట్ర సెపక్ తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలు ఆదివారం నాటికి ముగిసినాయి. ఈ నేపద్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. చివర్లో జరిగిన పోటీల్లో పలు క్రీడా జట్లు గెలుపొందినాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు సహకారం అందించారు. సాయంత్రం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగాన్ని విస్మరించిందని విమర్శ చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే క్రీడలకు ఎంతో చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు ,తెలుగు యువత అధ్యక్షులుముని రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా ,పార్టీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, పట్టణ అధ్యక్షులు బొలిగర్లశ్రీనివాస్ యాదవ్, పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకా ల కాంతారావు, తెలుగు యువత కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ దీనయ్య , మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షుడు ఏడుకొండలు, వీర మహిళా వాణి భవాని, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**పొదలకూరు మేజర్ న్యూస్..** ఆర్యవైశ్యులు కేవలం వ్యాపార రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లోనూ ఎదిగేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు తెలిపారు.పొదలకూరు పట్టణంలోని బోగోలు కృష్ణారెడ్డి కల్యాణ మండపంలో ఆదివారం జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు వంశంలో పుట్టిన మనం వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు పోవాలన్నారు. నూతనంగా ఎన్నికైన సంఘం సభ్యులు ఎవరైనా ఆర్థికంగా వెనుకబడి ఉంటే వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆర్యవైశ్యులు ఎదో ఒక పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని అన్ని విధాలా ఆదుకోవాలని ఆయ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు చేయూత అందిస్తామని అన్నారు. ఈ ప్రమాణ స్వీకార మహొత్సవానికి సభాధ్యక్షులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మొగళ్ళూరు వెంకట శేషయ్య, ఈ ప్రమాణ స్వీకార మహొత్సవంలో రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, ప్రధాన కార్యదర్శి చందా వెంకటస్వామి, వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ , రూరల్ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తెలన్నాకుల ఆదినారాయణ, రూరల్ ఆర్యవైశ్య యుజన విభాగమ అధ్యక్షులు రాజ సురేంద్ర ప్రమాణ స్వీకారం చేశారు.వీరితో జిల్లా రూరల్ యువజన ఆర్యవైశ్య సంఘం, జిల్లా మహిళా, పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం, మండల యువజన ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం అంగ రంగ వైభవంగా సాగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మెంటా వీరబ్రహ్మం గుప్తా , రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్



ప్రెసిడెంట్ తిరివీధి.ప్రకాష్ రావు, ప్రధాన కార్యదర్శి షణ్ముఖరావు, మహాసభ కోశాధికారి శ్రీనివాస్ , మహాసభ చీఫ్ ఆర్గనైజర్ కోట గురుబ్రహ్మం ,తిరువీధి రాధాకృష్ణయ్య, మహాసభ కార్యవర్గ సభ్యులు వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు బొంతల వెంకటేశ్వర్లు, జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండా ప్రవీణ్ శంకర్ ,యువజన సంఘం అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్ ,మహిళా అధ్యక్షురాలు కొప్పరావురి. రజిని పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గా రాజపూటి.ధనుంజయరావు, జొన్నలగడ్డ.బ్రహ్మయ్య, పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు చిట్టూరు వెంకట సుబ్రహ్మణ్యం, జిల్లా మహిళా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీగానున్న విజయలక్ష్మి, ట్రెజరర్ గా అమరా.సు ప్రజ ,రూరల్ యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా సురేంద్రబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తన్నీరు సురేష్ బాబు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుర్రం మీరా మధు , మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పైడా కామేశ్వరరావు, చిన్నా, రమేష్, సుధీర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్, 30 వ డివిజన్,నక్కగోపాల్ నగర్ లో జనసేన జెండా ఆవిష్కరణ..

**నెల్లూరు మేజర్ న్యూస్** జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్ సుచనలతో వీరమహిళ నాయకురాలు శ్రీమతి నాగరత్నం యాదవ్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,స్థానిక వీర మహిళలు నందిని, భారతి, రేణుక, ప్రసన్న, ఇందిర, కస్తూరి, కృష్ణవేణి, జనసేన నాయకులు రాష్ట్ర కార్యదర్శి సుందరరామిరెడ్డి, కావలి ఇన్చార్జి అలహరి సుధాకర్, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వై రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి కె కృష్ణారెడ్డి, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు మార్కెట్ సురేష్, ఆల్ ఇండియా చిరంజీవి యువత ఉపాధ్యక్షులు పీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు గుడి హరికుమార్ రెడ్డి, మేకల ప్రవీణ్, జన సైనికులు వెంకటగిరి కోన



రవిశంకర్, అరవ రాజేష్, చిత్తూరు రాము, నాని,ప్రశాంత్ గౌడ్, అలాగే టీడీపి శ్రీనివాసులు రెడ్డి ,నగర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఆషిక్, జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# హిమాలయ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నెల్లూరు కస్తూర్బా కళాక్షేత్రంలో సంతోష్ తరంగ్ పేరుతో హిమాలయ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ స్వాగతం పలికి , సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.

విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చూపుతున్న చోరవను పలువురు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హిమాలయ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కరస్పాండెంట్ శ్రీధర్ విద్యార్థులకు అంకితభావంతో విద్యను అందించడంలో ఆయన ఎల్లప్పుడు ముందుంటారని కొనియాడారు.తల్లిదండ్రులు పిల్లల్లో ధైర్య



సాహసాలు పెంపొందించాలని సూచించారు.చిన్న వయస్సు నుంచే పిల్లల్లో సమస్యలను ఎదుర్కొనే మనస్తత్వాన్ని అలవర్చాలని అన్నారు.చదువుకున్న వారికి ప్రస్తుతం అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు వారి పిల్లల్ని చక్కగా చదివించాలని సూచించారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రశాంతంగా నిర్వహించిన పోలీసులు.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహించే గ్రూప్-%××% వ్రాత పరీక్ష సందర్భంగా ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పోలీసు అధికారులు, సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు కనీస సదుపాయాలు కల్పించి, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణ జరిగింది.జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు పట్టణంలోని ట్రెజరీ, సర్వోదయ, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్, వి అర్ పిజి కాలేజ్, ఆల్ హుదా పాలిటెక్నిక్ కళాశాల మొదలగు కళాశాలల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, చేసిన అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సి హెచ్ సౌజన్య పలు సూచనలు చేశారు.

అనంతరం బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బంది, అభ్యర్థులు సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా తనిఖీలు చేస్తున్నారనీ, పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసి వేయించామని , పరీక్ష పూర్తయ్యేవరకు అధికారులు , సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద పాటించవలసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు.జిల్లాలో ఫిబ్రవరి 25న వివిధ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ 2 ప్రిలిమినరీ వ్రాత పరీక్షలో ఎటువంటి అవకతవకలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# 20వ డివిజన్ లో మేము సిద్ధం అంటూ ఎన్నికల ప్రచారం జోరు

**నెల్లూరు మేజర్ న్యూస్ :**నెల్లూరు నగరంలో 20వ డివిజన్ లో మేము సిద్ధం అంటూ ఎన్నికల ప్రచారం ఆదివారం జోరుగా సాగింది.

రాష్ట్ర వై.ఎస్.ఆర్.సిపి సేవాదల్ సెక్రటరీ,శ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం ఛైర్మన్, రావు శ్రీనివాసరావుఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్.సిపి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ రావాలని ముఖ్యమంత్రి గా ఆయన చేసిన మంచిని సంక్షేమం అభివృద్ధి ని వివరిస్తూ అదే విదంగా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన నెల్లూరు రూరల్ య.ఎల్.ఏ అభ్యర్థి మంచి వ్యక్తి అభివృద్ధి ప్రదాత ఆదాల ప్రభాకర్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 20వ డివిజన్ ప్రియమైన ప్రజానీకం మరియు మన వై.సి.పి నాయకులు అభిమానులు అందరూ మేము సిద్ధం అంటూ , ఆదాల ప్రభాకర్ రెడ్డి కి మద్దతు గా స్నేహ నగర్ లో ఎన్నికల ప్రచార కార్యక్రమం గడప గడపకి ప్రతి ఇంటికి నిర్వహించడం జరుగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ సెక్రెటరీ పెరుమాళ్ళ పద్మాజా యాదవ్,జిల్లా మహిళా సెక్రెటరీ పోతురాజు రమాదేవి,కన్వీనర్లు చెవిరెడ్డి గోపాల్ రెడ్డి,పోలంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి,వేలూరు రామ్మోహన్ యాదవ్,సురేష్



రెడ్డి,ప్రకాష్, శైలజమ్మ,రమణారెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,పోతురాజు శేఖర్,పోతురాజు మురళి,పసల రమణయ్య, నిర్మలానాయుడు,రాజేశ్వరి,దుర్గమ్మ,ప్రసనమ్మ,ఉషమ్మ, పున్నమ్మ,నాగమణి,విజయమ్మ,ముంతాజ్,బుజ్జయ్య,మారేళ్ల రాజశేఖర్,రాము,ముఖ్య నాయకులు,కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

# ఈవీఎంలు వద్దు- బ్యాలెట్ ముద్దు




**కోట మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా, కోట పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఈవీఎంలు వద్దు- బ్యాలెట్ ముద్దు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా, గౌరవ భారత రాష్ట్రపతి , భారత ఎన్నికల ప్రధాన అధికారి వారికి ఉత్తరం ద్వారా ఈ వి ఎం లపై వ్యతిరేకతను తెలియజేసెందుకు పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు నేను సైతం అంటూ మీ వంతు సహకారాన్ని అందించాలని కోరుతూ, సామాజిక కార్యకర్త, మరియు "లోకం చెప్పని నిజం" దినపత్రిక సంపాదకులు, షేక్ రఫీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అందుబాటులో ఉన్న వారిని ఆహ్వానిస్తూ... పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగస్వామ్యులను చేయడం జరిగింది. అనేకమంది ప్రజలు తనవంతు బాధ్యతగా నవసమాజ నిర్మాణానికి నాంది పలుకుతూ, ఈ వి ఎం లపై తమ వ్యతిరేకతను తెలియజేస్తూ, బ్యాలెట్ ప్రక్రియను కొనసాగించాలని, స్వచ్ఛందంగా తమ అభిప్రాయాలను సూచనలను పోస్ట్ కార్డు ద్వారా భారత రాష్ట్రపతి వారికి, భారత ఎన్నికల ప్రధాన కమీషనర్ వారికి పోస్ట్ కార్డులపై తమ చిరునామా, సంతకం చేసి కార్యక్రమంలోభాగస్వాములయ్యారు.

ఈవీఎంల వల్ల కలిగే నష్టాలను బ్యాలెట్ వల్ల కలిగే ప్రయోజనాలను ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీ, కోట బిట్టు 3 ఎంపీటీసీ సంసుద్దీన్ , బి రంగనాథ్, నౌషాద్ ,మల్లం ఆటో యూనియన్ నాయకులుమల్లికార్జున్ ,సురేంద్ర బాబు ,చెన్నకేశవులు , శ్రీరామ్ సురేష్, మద్రి అనిల్, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరు యాత్రలో...... ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతాం. భాజపా నాయకులు.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 25( మేజర్ న్యూస్)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రజాపోరు యాత్రలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని భారతీయ జనతా పార్టీ తెలిపింది. ఆదివారం ముత్తుకూరు మండల కేంద్రం బిజెపి కార్యాలయం వద్ద నుండి ప్రజా పోరు యాత్ర ప్రారంభం కావడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, నాయకులు రవీంద్రారెడ్డి ,ఈశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి ,మహిళా కార్యకర్తలు, పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శివ, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఊపి ఈ యాత్ర ప్రారంభించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈ యాత్ర కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోట పట్టణంలో పలు దుకాణాల్లో చోరి దొంగల భీభత్సం 1లక్ష 20వేలు దోపిడీ



**కోట, మేజర్ న్యూస్** కోట పట్టణంలోని పలు దుకాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం చోరీకి పాల్పడ్డారు. దుకాణదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ కాణిపాకం వినాయక ఫ్రూట్స్ షాపులో 60 వేల రూపాయలు,అల్లా రెడ్డిశ్యామ సుందర పురంలోని ఒక ఇంటిలో 60 వేల రూపాయలు దాదాపు1 లక్ష 20 వేల రూపాయలు చోరీ జరిగినట్లు ఫిర్యాదుదారులు పోలీసులుకు తెలిపారు. పలు దుకాణాల తాళాలు పగలగొట్టి సిసి కెమెరాలను ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారు. దుకాణాదారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం దుకాణాలను పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై కోట ఎస్సై నాగబాబును వివరణ కోరగా పలు దుకాణాలలో చోరీ జరిగిన మాట వాస్తవమేనని దుకాణదారుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# భక్తులకు అన్నదానం చేసిన ఎంపీ ఆదాల





### భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ విజయ గణపతి దేవస్థానం వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ ఆదాల

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 21వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ టీచర్స్ కాలనీ 1వ లైన్ లో వెలసియున్న శ్రీశ్రీశ్రీ విజయ గణపతి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థానం 8వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్, జిల్లా వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్ఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్వయంగా భక్తులకు అన్నదానం చేశారు. అంతకుముందు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శ్రీశ్రీశ్రీ విజయ గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం వార్షికోత్సవానికి హాజరైన భక్తజనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్వయంగా భోజన పదార్థాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, ఉభయకర్త వంగూరు పెంచల నరసారెడ్డి, స్థానిక డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు అశోక్, మధు, విజయ్, సుబ్రహ్మణ్యం, శ్రీను, రాజారెడ్డి, వెంగల్ రెడ్డి, అప్పల నాయుడు తదితరులతోపాటు

22, 23 డివిజన్ల కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, నగర వైస్సార్సీపీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, గునపాటి రమేష్ రెడ్డి, వై.శ్రీనివాసులు రెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, బెల్లంకొండ వెంకయ్య స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 23వ వార్డులో వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన యువత.

### మార్పు కోరుకుంటున్న యువత కావ్య కృష్ణారెడ్డి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆదివారం స్థానిక మున్సిపల్ 23వ వార్డులో వర్ధిని వెంకటేశ్వర్లు నాయుడు, కిషోర్ ,గోసురవి ,షేక్ రమీజ్మమరియు నూతనంగా ఓటు వచ్చిన వారు ఆదివారం 23వ వార్డు నుండి యువత బైకులతో ర్యాలీగా స్థానిక ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. టిడిపి కావలి పట్టణ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. అనంతరం కావ్య వారిని కండువా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కావ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో యువత మార్పును కోరుకుంటున్నారు. అలాగే యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, అలాగే కావలిని నియోజకవర్గాల అన్ని ప్రాంతాల నుండి యువత నాకు మద్దతు తెలపడానికి ముందుకు వస్తున్నారని, యువత కావలి అభివృద్ధి కోసం కావలిలో ప్రశాంతమైన వాతావరణ కోసం ప్రశాంతమైన జీవితంకోసం, వైసీపీ మీద వ్యతిరేకతతో మార్పు కోరుకుంటున్నారని, చంద్రబాబు అయితే యువతకు



ఉద్యోగం కల్పిస్తారని నమ్మకం, గ్యారంటీతో ముఖ్యమంత్రి చేసుకోవాలని అలాగే కావలి నియోజకవర్గం లో నన్ను గెలిపించేదుకు యువత చేస్తున్న కృషి మరుగులెందని, వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

# సామజిక న్యాయం జగన్ కే సాధ్యం.

## బిసి లను దగా పర్చిన చంద్రబాబు.

### సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం. సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్

రెడ్డి. ఉదయగిరి మేజర్ న్యూస్ 2024లో అభ్యర్థుల ప్రకటనలో రాష్ట్రముఖ్యమంత్రిజగన్ మోహన్ రెడ్డి సామజిక న్యాయం పాటించి అందరికి అవకాశం కల్పించిన దమ్మున్న నాయకుడు జగన్ అన్నారు చంద్రబాబు నాయుడు బిసి లను దగపర్చారాని ఆయన దుయ్యాపట్టారు ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని మెయిన్ బజారు బాలాజీ నగర్ లో విజయి భవ యాత్ర. సందర్భంగా రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో జన్మభూమి కమిటీ లతో ప్రభుత్వ పథకాలు ప్రజల దరి చేరలేదన్నారు . తెలుగుదేశం పార్టీ నాయకులు అవినీతి సొమ్ము దోచుకొని దాచుకున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ, ద్వారా రాజకీయాలకు, పార్టీలకు, అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు రాష్ట్ర రాజధానులకి, జిల్లా కేంద్రాలకు, పరిమితమైన సచివాలయ వ్యవస్థను అట్టడుగు



గ్రామానికి తీసుకొని వచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కె దక్కుతుందని తెలిపారు. గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు

**సచివాలయం వ్యవస్థ దేశానికే ఆదర్శం**

ఇళ్ల వద్దకే జగనన్న పాలనతో అన్ని వర్గాల ప్రజల ఆనందం ఉదయగిరి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి

దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గానుగపెంట ఓబులరెడ్డి ఉపసర్పంచ్ ముత్తుజా హుస్సేన్ వక్స్ బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎసదని ఎసదని మాజీ సర్పంచులు అక్కులరెడ్డి. ములేసుబ్బారెడ్డి అక్కి భాస్కరరెడ్డి గానుగ పెంట శ్రీనువాసులరెడ్డి ఉప్పుటూరి శ్రీనివాసులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

# సిరిపురం లో వైసీపీ నుండి టిడిపిలోకి భారీ చేరికలు



**కావలి మేజర్ న్యూస్:**కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామములో ఆదివారం తెలుగుదేశం పార్టీ కావలి ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి నాయకత్వంలో వైసీపీ నుండి భారీగా టిడిపిలో చేరారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో షేక్ సుల్తాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పెద్ద ఎత్తున ముస్లింలు మద్దతు తెలపడంతో కృష్ణారెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నామీద అభిమానంతోనాకు మద్దతుపలు కుతున్న ముస్లిం సోదరులకు, అభిమానులకు, యువతకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఒకసారి కావలి నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ మౌలానా తదితరులు ఉన్నారు.

### సమాచార చట్టంపై అవగాహన పెంచుకోవాలి.

### లోక్సత్తా నేత మాలకొండారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అవనీతి ని నియంత్రించాలని లోక్సత్త ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రజా స్వామ్యం లో అధికారం సొమ్ము ప్రజలదని పాలనా సమాచార హాక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని పోరాడి సాధించుకున్నారు 2005 లో కేంద్ర ప్రభుత్వం ఈ సహా చట్టాన్ని తీసుకోరావడం తెలిపారు. అన్నారు ఈ చట్టం అమలు చేసి 18 సంవత్సరాలు అయిందని తెలిపారు. ఈ సహ చట్టం ప్రకారం సెక్షన్ 4 , 1 బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఈ సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అడిగిన సమాచారాన్ని పౌరులకు30 రోజుల్లో ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం చేసిన, జాప్యం చేసిని 25000 ల రూపాయల వరకు అపరాధ రుసుము విధించవచ్చు అన్నారు. ఈ చట్టం అమలు జరపడం వలన పరిపాలన లో పారదర్శకత్వం ఏర్పడి అవినీతిని నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు .

### టిడిపిలో చేరిన బిజెపి నాయకులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆదివారం స్థానిక 25వ వార్డు చెందిన కావలి పట్టణ బిజెపి మాజీ ఉపాధ్యక్షులు టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ బోర్డ్ మెంబర్ పొన్నగంటి మురళి బిజెపి తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కావ్య మాట్లాడుతూ, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.